



ఆదివారం 27 జూలై 2025 పేజీలు : 10


# సైబర్ నేరాలపై ప్రజలు అప్రమత్తంగా ఉండాలి



ప్రస్తుత సమాజంలో సైబర్ నేరాలు రకరకాలుగా అధికమయ్యే ప్రాబల్యం ఎక్కువగా ఉంది కాబట్టి ప్రజలందరూ అప్రమత్తంగా ఉండాలని జిల్లా ఎస్పీ డి.జానకి శనివారం నాడు జిల్లా పోలీస్ కార్యాలయంలో ఒక ప్రకటనలో తెలిపారు. సైబర్ నేరానికి గురైతే 1930 నెంబర్ కి ఫోన్ చేయాలని అన్నారు. ఈ వారంలోనే జిల్లాలోని సైబర్ క్రైమ్ సుమారుగా 22 ఫిర్యాదులు నమోదు అయినట్లు ఆమె తెలిపారు. సోషల్ మీడియా ఫ్రాడ్ జాబ్స్ ఫ్రాడ్ లోన్ ఫ్రాడ్ ఇన్వెస్ట్మెంట్ ఫ్రాడ్ క్రెడిట్ కార్డు నెంబర్ చెప్పండి అని రకరకాలుగా ఫోన్ కాల్స్ వస్తాయి కాబట్టి ప్రజలందరూ అప్రమత్తంగా ఉండాలని తెలిపారు. సైబర్ క్రైమ్ పై ప్రత్యేక బృందం ఏర్పాటు చేసి పర్యవేక్షణ బాధ్యతలకు సత్వర న్యాయం అందించే దిశగా కృషి చేస్తుంది అన్నారు.

# సీజనల్ వ్యాధులు వ్యాప్తి చెందకుండా ముందస్తు జాగ్రత్త చర్యలు చేపట్టాలి

వర్షాకాలం సీజనల్ వ్యాధులు వ్యాప్తి చెందకుండా ముందస్తు జాగ్రత్త చర్యలు చేపట్టాలని జిల్లా కలెక్టర్ బి.యం సంతోష్ అధికారులను ఆదేశించారు. శనివారం ఇటిక్యాల మండలంలోని కొండేర్ గ్రామంలో ఆరోగ్య ఉప కేంద్రాన్ని జిల్లా కలెక్టర్ బి. యం.సంతోష్ ఆకస్మిక తనిఖీ చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, వర్షాకాలంలో సీజనల్ వ్యాధులు ప్రబలే అవకాశం ఉన్నందున అప్రమత్తంగా ఉండాలని అధికారులను ఆదేశించారు. ఆస్పత్రిలో పారిశుధ్య నిర్వహణ పకడ్బందీగా చేపట్టలని తెలిపారు.



# అధికారులు అప్రమత్తంగా ఉండాలి



అన్ని రకాల ముందస్తు చర్యలు చేపట్టాలి

అన్ని శాఖల జిల్లా అధికారులు ప్రధాన కేంద్రాల్లోనే అందుబాటులో ఉండాలి

క్షేత్ర స్థాయిలో ఎప్పటికప్పుడు పర్యవేక్షిస్తూ.. సమన్వయంతో పనిచేయాలి

ప్రజల అత్యవసర సేవలకు ఇబ్బందులు తలెత్తకుండా నిరంతర పర్యవేక్షణ చేపట్టాలి

సీజనల్ వ్యాధులు, అంటు వ్యాధులు ప్రబలకుండా ముందస్తు చర్యలు తీసుకోవాలి

అధికారులతో నిర్వహించిన సమావేశంలో ఉమ్మడి జిల్లా స్పెషల్ ఆఫీసర్ జి. రవి నాయక్

వర్షాకాలంలో భారీ వర్షాలు కురిసే అవకాశం ఉన్నందున అన్ని శాఖల అధికారులు అప్రమత్తంగా ఉండి ఎటువంటి ప్రాణ, ఆస్తి నష్టం సంభవించకుండా తగు ముందస్తు చర్యలు తీసుకోవాలని ఉమ్మడి జిల్లా స్పెషల్ ఆఫీసర్ జి. రవి నాయక్ ఆదేశించారు. శనివారం జిల్లా కలెక్టర్ కార్యాలయం లో జిల్లా కలెక్టర్ విజయేందిర బోయి, ఎస్.పి.డి.జానకి లతో కలిసి రెవెన్యూ, మున్సిపల్, ఇరిగేషన్, వైద్య ఆరోగ్య శాఖ, అగ్నిమాపక శాఖ, విద్యుత్, మత్స్య, వ్యవసాయ శాఖ, పశు సంవర్థక శాఖ,ఆపద మిత్ర వాలంటీర్ లతో సమీక్ష సమావేశం నిర్వహించి వర్షాకాలం లో విపత్తు లు సంభవించకుండా ముందు జాగ్రత్త ప్రణాళిక, సీజనల్ వ్యాధులు నియంత్రణ, వ్యవసాయ పంటలకు ఎరువులు లభ్యత, రేషన్ కార్డుల పంపిణీ పై సమీక్షించి తగు సూచనలు చేశారు

# వర్షాకాలంలో భారీ వర్షాలు కురిసే అవకాశం ఉన్నందున అధికారులు అప్రమత్తంగా ఉండాలి

అన్ని రకాల ముందస్తు చర్యలు చేపట్టాలి

అన్ని శాఖల జిల్లా అధికారులు ప్రధాన కేంద్రాల్లోనే అందుబాటులో ఉండాలి

క్షేత్ర స్థాయిలో ఎప్పటికప్పుడు పర్యవేక్షిస్తూ.. సమన్వయంతో పనిచేయాలి

ప్రజల అత్యవసర సేవలకు ఇబ్బందులు తలెత్తకుండా నిరంతర పర్యవేక్షణ చేపట్టాలి

సీజనల్ వ్యాధులు, అంటు వ్యాధులు ప్రబలకుండా ముందస్తు చర్యలు తీసుకోవాలి

అధికారులతో నిర్వహించిన సమావేశంలో ఉమ్మడి జిల్లా స్పెషల్ ఆఫీసర్ జి. రవి నాయక్



**మహబూబ్ నగర్ జూలై 26 ( ప్రజా జ్యోతి జిల్లా ప్రతినిధి )** వర్షాకాలంలో భారీ వర్షాలు కురిసే అవకాశం ఉన్నందున అన్ని శాఖల అధికారులు అప్రమత్తంగా ఉండి ఎటువంటి ప్రాణ, ఆస్తి నష్టం సంభవించకుండా తగు ముందస్తు చర్యలు తీసుకోవాలని ఉమ్మడి జిల్లా స్పెషల్ ఆఫీసర్ జి. రవి నాయక్ ఆదేశించారు. శనివారం జిల్లా కలెక్టర్ కార్యాలయం లో జిల్లా కలెక్టర్ విజయేందిర బోయి, ఎస్.పి.డి.జానకి లతో కలిసి రెవెన్యూ, మున్సిపల్, ఇరిగేషన్, వైద్య ఆరోగ్య శాఖ, అగ్నిమాపక శాఖ, విద్యుత్, మత్స్య, వ్యవసాయ శాఖ, పశు సంవర్ధక శాఖ,ఆపద మిత్ర వాలంటీర్ లతో సమీక్ష సమావేశం నిర్వహించి వర్షాకాలం లో విపత్తు లు సంభవించకుండా ముందు జాగ్రత్త ప్రణాళిక, సీజనల్ వ్యాధులు నియంత్రణ, వ్యవసాయ పంటలకు ఎరువులు లభ్యత, రేషన్ కార్డుల పంపిణీ పై సమీక్షించి తగు సూచనలు చేశారు . ఆయా శాఖల అధికారులు తమ శాఖ ద్వారా తీసుకుంటున్న చర్యలు వివరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఇప్పటికే రాష్ట్ర ముఖ్యమంత్రి, రాష్ట్ర ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి సమీక్షించి ఆదేశాలు జారీ చేశారని, ప్రభుత్వ ప్రాధాన్య కార్యక్రమాలు ఉమ్మడి జిల్లాల వారీగా స్పెషల్ ఆఫీసర్ లను పర్యవేక్షణ కు నియమించి నట్లు తెలిపారు. జిల్లా విపత్తు నిర్వహణ ప్రణాళిక ననుసరించి భారీ వర్షాలు కురిసినా ఎటువంటి విపత్తు ఆస్తి,ప్రాణ నష్టం జరగకుండా అన్ని శాఖల అధికారులు క్షేత్ర స్థాయిలో సమర్ధవంతంగా పని చేయాలని అన్నారు. లోతట్టు ప్రాంతాలు వరద నీరు చేరే ప్రాంతాలు గుర్తించి అక్కడి ప్రజలను సురక్షిత ప్రాంతాలకు తరలించేలా సిద్ధంగా ఉండాలని అన్నారు. మ్యాన్ హోల్స్ ఉంటే మున్సిపల్, గ్రామ పంచాయతీ అధికారులు ప్రమాదం జరుగకుండా జాగ్రత్తలు తీసుకోవాలని, డ్రైన్ లు క్లీన్ చేయాలని సూచించారు. ఇరిగేషన్ ప్రాజెక్ట్ లు, చెరువు లు నీటి మట్టం రెగ్యులర్ గా మానిటర్ చేయాలని,పూర్తి నీటి మట్టం తో నిండిన చెరువులు తెగి గండి పడే ప్రమాదం ఉందని,చెరువు కట్ట బలహీన పడి గండి పడితే తగు మెటీరియల్ తో సిద్ధంగా ఉండాలని అన్నారు భారీ వర్షాలు కురిసి నప్పుడు చెరువులలో, ప్రాజెక్టులలో చేపల వేటకు వెళ్లకుండా, గ్రామస్థులకు, ప్రజలకు, మత్స్య కారులకు అవగాహన కలిగించాలని అన్నారు. లోతట్టు ప్రాంతాల్లో కాజ్ వే లను అర్ బి, పంచాయతీ అధికారులు తనిఖీ చేయాలని అన్నారు. పోలీస్, అగ్నిమాపక, పంచాయతీ ,రెవెన్యూ శాఖల సమన్వయంతో కాజ్ వే లపై వర్షపు నీరు పొంగి ప్రవహించినప్పుడు వేరే మార్గాలను గుర్తించి ట్రాఫిక్ మళ్ళించే ఏర్పాట్లు చేయాలని అన్నారు. విద్యుత్ షాక్ వలన మెరుపులు, ఉరూములు పడి చెట్లు,ట్రాన్స్ఫార్మర్ ల వద్ద ప్రమాదం సంభవించే అవకాశం ఉందని, ఇటువంటి సంఘటనలు జరగకుండా తీసుకోవలసిన జాగ్రత్తల పై ప్రజలకు అవగాహన కలిగించాలని అన్నారు. ఆడియో ద్వారా గ్రామ పంచాయతీ, మున్సిపాలిటీ లల్లో ఆడియో ప్లే చేసి అవగాహన కలిగించాలని అన్నారు త్రాగు నీరు కలుషితం కాకుండా సురక్షిత నీరు సరఫరా చేయాలని సూచించారు. ఖాళీ ప్రదేశాల్లో నీరు నిలవ లేకుండా తొలగించాలని,నీరు నిలువ తో దోమలు వృద్ధి చెందుతాయని అన్నారు. డెంగ్యూ, మలేరియా, సీజనల్ వ్యాధులు,అంటూ వ్యాధులు ప్రబలే అవకాశం ఉందని,పారిశుధ్యం దృష్టి సారించాలని,పరిశుభ్రత చర్యలు,వైద్య ఆరోగ్య శాఖ అవసరమైన చోట మెడికల్ క్యాంపు లు నిర్వహించాలని సూచించారు. పరీక్షల నిర్వహణకు అవసరమైన కిట్ లు సిద్ధంగా ఉండాలని అన్నారు. విపత్తు జరిగిన అగ్నిమాపక శాఖ 20 మంది శిక్షణ పొందిన సిబ్బంది అవసరమైన పరికరాలు,బోట్స్ తో సిద్ధంగా ఉండాలని అన్నారు..ఉమ్మడి నేషనల్ డిజాస్టర్ రెస్పాన్స్ టీమ్ 100 మంది కూడా తమ సేవలు అందిస్తారని తెలిపారు. ఆపద మిత్ర వాలంటీర్ ల సేవలు కూడా గ్రామాల్లో వినియోగించుకోవాలని అన్నారు. సోషల్ మీడియా లో వచ్చే వార్తలు పోలీస్ శాఖ మానిటర్ చేయాలని సూచించారు. నిరంతర వర్షాల వలన శిధిల భవనాలు కూలే ప్రమాదం ఉన్నందున అటువంటి భవనాలు గుర్తించి తగు జాగ్రత్త లు తీసుకోవాలని అన్నారు. జిల్లా కలెక్టర్ కార్యాలయం లో వర్షాలు,ఇతరత్రా అత్యవసర సమస్యలపై ఇంటిగ్రేటెడ్ కంట్రోల్ రూం ఏర్పాటు చేసి అన్ని శాఖల సిబ్బంది నియమించాలని సూచించారు.కంట్రోల్ రూం నెంబర్ విస్తృతంగా ప్రచారం చేయాలని అన్నారు. వానాకాలం లో పంటల సాగు, ఎరువులు లభ్యత పై వ్యవసాయ శాఖ అధికారులతో సమీక్షించారు జిల్లాలో సరిపడా ఎరువులు అందుబాటులో ఉన్నట్లు జిల్లా వ్యవసాయ అధికారి వివరించారు. యూరియా పంట సాగుకు మాత్రమే వినియోగించాలని పరిశ్రమలకు,ఇతర అవసరాలకు వినియోగించే అవకాశం ఉన్నందున తగు పర్యవేక్షణ చేయాలని,ఎరువులు కృత్రిమ కొరత సృష్టించకుండ ఎరువుల స్టాక్ పర్యవేక్షణ చేయాలని అన్నారు. జిల్లాలో రేషన్ కార్డుల పంపిణీ పై సమీక్షించారు.జిల్లాల్లో ఆరు మండలాల్లో పంపిణీ పూర్తి చేసినట్లు పౌర సరఫరాల అధికారి వివరించారు.అన్ని మండలాల్లో ప్రజా ప్రతినిధులను సంప్రదించి ప్రభుత్వం నిర్దేశించిన షెడ్యూల్ ప్రకారం కొత్త రేషన్ కార్డులు పంపిణీ పూర్తి చేయాలని అన్నారు. జిల్లా కలెక్టర్ విజయేందిర బోయి మాట్లాడుతూ ఇప్పటికే జిల్లా కలెక్టర్ కార్యాలయం లో 24 7 కంట్రోల్ రూం ఏర్పాటు చేయడం జరిగిందని తెలిపారు. వర్షాకాలం లో విద్యుత్ షాక్ తగిలే ప్రమాదం ఉన్నందున జాగ్రత్తలపై మీడియా ద్వారా అవగాహన కలిగించినట్లు తెలిపారు.మాజీ సైనికులు,స్వయం సహాయక సంఘాల మహిళలకు ఆపద మిత్ర వాలంటీర్ లుగా 100 మందికి విపత్తులు సందర్భంగా తీసుకోవలసిన జాగ్రత్తలపై శిక్షణ నిర్వహించడం జరిగిందని తెలిపారు. పారిశుధ్యం అత్యంత ప్రాధాన్యత నిచ్చి మున్సిపల్, పంచాయతీ అధికారులకు ఆదేశాలు జారీ చేసినట్లు తెలిపారు. వాతావరణ శాఖ బులెటిన్ లు,సూచనలు తెలిపారు. ఎస్.పి. డి జానకి మాట్లాడుతూ పోలీస్ శాఖ మున్సిపల్, ఇతర శాఖల సమన్వయంతో అప్రమత్తంగా ఉందని అన్నారు. వర్షాల వలన ముఖ్యంగా ట్రాఫిక్ ఇబ్బంది ప్రాంతాల్లో ఇబ్బంది లేకుండా చర్యలు తీసుకుంటున్నట్లు తెలిపారు. సమావేశం లో స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ శివేంద్ర ప్రతాప్,రెవెన్యూ అదనపు కలెక్టర్ ఏనుగు నర్సింహా రెడ్డి,వ్యవసాయ శాఖ అధికారి వెంకటేష్,జిల్లా పౌర సరఫరాల అధికారి గంప శ్రీనివాస్,సి.పి. ఓ రవీందర్,జిల్లా వైద్య ఆరోగ్య శాఖ అధికారి డా కె.కృష్ణ,అర్.డి. ఓ నవీన్, పశు సంవర్ధక అధికారి డా మధు సూధన్,మత్స్య శాఖ అధికారి రాధా రోహిణి,అగ్నిమాపక శాఖ అధికారి కిషోర్ ఇతర శాఖల అధికారులు పాల్గొన్నారు.

## చౌటుప్పల్ లో రోడ్డు ప్రమాదం ఇద్దరు డీఎస్పీల దుర్మరణం

**నల్గొండ :** చౌటుప్పల్ లో జరిగిన రోడ్డు ప్రమాదంలో ఆంధ్ర ప్రదేశ్ కు చెందిన ఇంటెలిజెన్స్ డీఎస్పీ చక్రధర్ రావు, మరో డీఎస్పీ శాంతా రావు దుర్మరణం పాలయ్యారు. తీవ్రంగా గాయపడ్డ మరో అధికారి ప్రసాద్ ను హుటాహుటిన ఆసుపత్రికి తరలించారు. అయన పరిస్థితి విషమంగా వుంది. మృతులు ప్రయాణిస్తున్న కారు అదుపు తప్పి డివైడర్ ను డీ కొట్టి అవతల వైపు వైపుకు దూసుకువచ్చింది. ఎదురుగా వచ్చిన లారీ కారును కొట్టింది. ఘటనలో ఇద్దరు డీఎస్పీలు . స్పాట్ లో ప్రాణాలు విడిచారు. ఇద్దరు డీఎస్పీల మృతిపై హోంమంత్రి అనితగ్భ్రాంతి వ్యక్తం చేసారు. విధినిర్వహణలోని పోలీసులు మరణించడం బాధాకరమని అన్నారు. క్షతగాత్రులకు మెరుగైన వైద్యం అందిస్తామని అన్నారు.

## ముఖ్యమంత్రిపై అనుచిత వ్యాఖ్యలు పాడి కౌశిక్ రెడ్డి నివాసం వద్ద ఉద్రిక్తత?

**బీఆర్ఎస్ శ్రేణుల మోహరింపు....**

**హైదరాబాద్ :** ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డిపై నిన్న బీఆర్ఎస్ ఎమ్మెల్యే పాడి కౌశిక్ రెడ్డి చేసిన అనుచిత వ్యాఖ్యలు రాష్ట్రంలో రాజకీయ వేడిని రాజేశాయి. ఈ వ్యాఖ్యల పట్ల తీవ్ర ఆగ్రహంతో ఉన్న కాంగ్రెస్ పార్టీ నాయకులు మరియు ఎన్ఎస్యూఐ (ఔజఎ) కార్యకర్తలు పాడి కౌశిక్ రెడ్డిపై దాడి చేసే అవకాశం ఉందనే సమాచారంతో కొండాపూర్లోని ఆయన నివాసం వద్ద ఉద్రిక్త వాతావరణం నెలకొంది. పరిస్థితిని పసిగట్టిన బీఆర్ఎస్ పార్టీ నాయకులు మరియు కార్యకర్తలు పెద్ద సంఖ్యలో పాడి కౌశిక్ రెడ్డి ఇంటికి చేరుకుంటున్నారు. తమ పార్టీ ఎమ్మెల్యేకు మద్దతుగా, కాంగ్రెస్ శ్రేణుల దాడిని అడ్డుకునేందుకు వారు మోహరించారు. కౌశిక్ రెడ్డి నివాసం పరిసరాల్లో పోలీసులు అదనపు బలగాలను మోహరించి, ఎలాంటి అవాంఛనీయ ఘటనలు జరగకుండా పటిష్ట భద్రతా ఏర్పాట్లు చేస్తున్నారు.

## నాటు తుపాకుల కలకలం .. స్వాధీనం చేసుకున్న పోలీసులు

**ఖమ్మం :** ఖమ్మం జిల్లా కల్లూరు మండలం తాళ్లూరి వెంకటాపురం గ్రామం లో పోలీసులు అనుమతులు లేని నాటు తుపాకులను స్వాధీనం చేసుకోవడం కలకలం రేపింది. తాళ్లూరి వెంకటపురం గ్రామంలో చెరువు వద్ద కాపలాదారులైన ఘంటసాల లక్ష్మీనారాయణ, పెద్దిరాజు అనే ఇద్దరు వ్యక్తులు నాటు తుపాకులు కలిగి ఉన్నారన్న పక్కా సమాచారంతో పోలీసులు దాడులు జరిపారు. నిందితులనుంచి అనుమతులు లేని రెండు నాటు తుపాకులు, గన్ పౌడర్ ను స్వాధీనం చేసుకున్నారు. లైసెన్స్ లేకుండా నాటు తుపాకీ కలిగి ఉండడంతో ఇద్దరి వ్యక్తుల పై కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు కల్లూరు పోలీసులు తెలిపారు.

## డిజిటల్ డిటాక్స్... వన్ మంత్ బ్రేక్!

**హైదరాబాద్ :** 'జబర్దస్త్' పేరు చెబితే తెలుగు ప్రేక్షకులకు ముందుగా గుర్తుకు వచ్చే సెలబ్రిటీలలో రష్మీ గౌతమ్ ఒకరు. ఆ షో యాంకరింగ్ చేయడం ద్వారా ఆవిడ చాలా పాపులర్ అయ్యారు. తన అభిప్రాయాలను సోషల్ మీడియాలో చాలా స్ఫూర్తిగా, నిర్మొహమాటంగా వెల్లడించే రష్మీ గౌతమ్, నెల రోజుల పాటు ఆ సోషల్ మీడియాకు బ్రేక్ ఇవ్వాలని డిసైడ్ అయ్యారు.'హలో... నెల రోజులు సోషల్ మీడియాకు దూరంగా ఉండాలని (డిజిటల్ డిటాక్స్) నిర్ణయించుకున్నాను. వ్యక్తిగత జీవితంతో పాటు వృత్తిపరమైన అంశాలలోనూ కాస్త 'లో'లో ఉన్నాను (అనుకోనివి జరగడం వల్ల బాధ పడటం కావచ్చు). ఈ టైంలో నేను తీసుకునే నిర్ణయాలను సోషల్ మీడియా ప్రభావితం చేసే అవకాశం ఉంది. అందుకని, బ్రేక్ తీసుకుంటున్నాను. అయితే ఒక్కటి మాత్రం ప్రామిస్ చేయగలను. మరింత శక్తివంతంగా మీ ముందుకు వస్తాను. నేను మునుపటిలా హుషారుగా ఉండటానికి నా ఎనర్జీని మళ్ళీ పొందాలి. నా మీద ఎవరి ప్రభావం ఉండకూడదు. నేను ఎప్పుడూ స్ట్రాంగ్‌గా ఉంటాను. అయితే కొన్ని విషయాలను సరి చేయాల్సిన సమయం వచ్చింది. నేను సోషల్ మీడియాకు కాస్త విరామం ఇస్తున్నా మీ ప్రేమ, అభిమానం ఎప్పుడూ ఇలాగే ఉంటాయని ఆశిస్తున్నాను"

# త్వరలోనే దేవరకద్రలో అండర్ పాస్ బ్రిడ్జి ఏర్పాటు..

రాష్ట్ర బిజెపి అధ్యక్షులు రామచంద్రరావు.. ఎంపీ అరుణ..

**దేవరకద్ర జులై 26 ప్రజా జ్యోతి** దేవరకద్ర నియోజకవర్గ కేంద్రంలో త్వరలోనే అండర్ పాస్ బ్రిడ్జి ఏర్పాటు చేయడం జరుగుతుందని ఇందులో ఎటువంటి అనుమానం లేదని తెలంగాణ రాష్ట్ర బిజెపి అధ్యక్షులు రామచంద్రరావు, పాలమూరు ఎంపీ డి కే అరుణమ్మ అన్నారు. శనివారము నారాయణపేటకు వెళుతుండగా మార్గమధ్యలో దేవరకద్రలో సీనియర్ బిజెపి నాయకులు దేవన్న సాగర్ సాయి క్లాత్ స్టోర్ ను సందర్శించారు. అక్కడ దేవన్న సాగర్ నూతన రాష్ట్ర బిజెపి అధ్యక్షుడు రామచంద్రరావుకు శాలువాతో ఘనంగా సన్మానం చేశారు. దేవరకద్ర నియోజకవర్గ కేంద్రంలో ప్రజలు రైల్వే గేట్ మూతపడడంతో చాలా ఇబ్బందులు పడుతున్నారని త్వరగా అండర్ పాస్ బ్రిడ్జి ఏర్పాటు చేయాలని గతంలో ఎంపీని కోరినట్లు నాయకులు తెలిపారు. అందుకు స్పందిస్తూ త్వరలోనే దేవరకద్ర నియోజకవర్గ కేంద్రంలో రైల్వే గేట్ వద్ద అండర్ పాస్ బ్రిడ్జి ఏర్పాటు చేసేందుకు చర్యల గూడ తీసుకోవడం జరుగుతుందని వారు తెలిపారు. ప్రజల చిరకాల



ఆకాంక్ష త్వరలోనే నెరవేరా బో తుందని నాయకులు తెలిపారు. పార్టీ అధ్యక్షుని వెంట పద్మజ రెడ్డి జిల్లా అధ్యక్షులు శ్రీనివాస్ రెడ్డి పవన్ కుమార్ రెడ్డి యజ్ఞ భూపాల్ రెడ్డి నరేష్ కుమార్ తదితర బిజెపి నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

# ప్రతి విద్యార్థికి నాణ్యమైన విద్య,మౌలిక వసతులు అందించడమే ప్రభుత్వ లక్ష్యం

:జిల్లా కలెక్టర్ బి.ఎం.సంతోష్

**గద్వాల జూలై26(ప్రజా జ్యోతి ప్రతినిధి):**ప్రభుత్వ గురుకులాల్లో విద్యార్థులకు నాణ్యమైన విద్యతో పాటు అవసరమైన వసతులన్నీ సమకూర్చాలని కలెక్టర్ బి.యం.సంతోష్ అధికారులను ఆదేశించారు.శనివారం కేటిదొడ్డి మండలానికి చెందిన పూటన్ పల్లి గ్రామంలోని తెలంగాణ ట్రైబల్ వెల్ఫేర్ గురుకుల పాఠశాలలోని విద్యార్థులకు అందుతున్న విద్యా ప్రమాణాలు,వసతుల స్థితిగతులపై కలెక్టర్ ఆకస్మికంగా తనిఖీ నిర్వహించారు.ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ,ప్రతి విద్యార్థికి నాణ్యమైన విద్య,మౌలిక వసతులు అందించడమే ప్రభుత్వ లక్ష్యమని అన్నారు.విద్యార్థుల భద్రత,పరిశుభ్రత,ఆరోగ్యం విషయంలో రాజీ లేకుండా చర్యలు చేపట్టాలన్నారు సూచించారు.ప్రతి తరగతిలో విద్యార్థులకు పాఠాలు స్పష్టంగా అర్థమయ్యేలా విద్యను బోధించాలనీ,భోజనం నాణ్యతపై రాజీ లేకుండా మెనూ ప్రకారం పౌష్టికాహారం అందించాలన్నారు. విద్యతోపాటు క్రీడలు,సృజనాత్మక కార్యకలాపాల్లో విద్యార్థులను ప్రోత్సహించాలని,పాఠశాల పరిసర పరిశుభ్రతపై ప్రత్యేక శ్రద్ధ చూపాలని సూచించారు.విద్యార్థుల్లో శుభ్రతపై అవగాహన కల్పించేందుకు ఉపాధ్యాయులు చొరవ చూపాలని,తరచూ ముఖాముఖి సంభాషణల ద్వారా వారి సమస్యలు తెలుసుకొని,



ప్రోత్సహించే విధంగా ముందుండాలని కలెక్టర్ సూచించారు.ఈ సందర్భంగా విద్యార్థులతో ముఖాముఖి మాట్లాడిన కలెక్టర్, పాఠశాలలో అందుతున్న వసతులపై వారి అభిప్రాయాలను తెలుసుకున్నారు. విద్యార్థులు నిరంతరం కష్టపడి చదివి మెరుగైన విజయాలు సాధించాలని ఆకాంక్షించారు.భవిష్యత్ నిర్మాణానికి అవసరమైన అన్ని సదుపాయాలను ప్రభుత్వం పూర్తిగా అందిస్తోందని, వాటిని సద్వినియోగం చేసుకోవాలని విద్యార్థులకు సూచించారు. కార్యక్రమంలో పాఠశాలల ఇన్చార్జి ప్రిన్సిపల్ సుచరిత, అధ్యాపకులు, సిబ్బంది, విద్యార్థులు పాల్గొన్నారు.

# రేషన్ కార్డులు పంపిణీ చేసిన ఎమ్మెల్యే

? అడ్డాకుల, జూలై 26 (ప్రజా జ్యోతి) అడ్డాకుల మండల కేంద్రంలో శనివారం సాయంత్రం దేవరకద్ర ఎమ్మెల్యే మధుసూదన్ రెడ్డి కొత్తగా మంజూరైన రేషన్ కార్డులను పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఎన్నికల్లో ఇచ్చిన హామీలను ఒక్కొక్కటిగా అమలు చేస్తూ ప్రజాసంక్షేమం దిశగా పాలన సాగిస్తున్నామని అన్నారు, గత ప్రభుత్వం డబుల్ బెడ్ రూమ్ ఇండ్లు అంటూ ప్రజలకు మాయమాటలు చెప్పి చేతులు దులుపుకున్నారని, ఇచ్చిన మాట మేరకు ప్రజా ప్రభుత్వంలో అర్హులైన వారికి మొదటి విడతలో 3625 ఇండ్లు మంజూరు చేయడంతో ప్రజలు ఎక్కడికక్కడ ఇండ్ల నిర్మాణాలను చేపట్టారని, త్వరలో రెండో విడత ఇందిరమ్మ ఇండ్లను మంజూరు చేస్తామని పేర్కొన్నారు. ?అనంతరం కళ్యాణ లక్ష్మీ, షాది ముబారక్, సీఎం రిలీఫ్ ఫండ్ చెక్కులను లబ్ది దారులకు అందజేశారు. ఈ కార్యక్రమంలో




అధికారులు, నాయకులు ప్రజలు పాల్గొన్నారు.

## కలెక్టర్ బాదావత్ సంతోష్ ను పరామర్శించిన టియూడబ్ల్యూజే-హెచ్ 143 నాయకులు

జనగాం జిల్లా సూరారంలో శాంతమ్మకు నివాళులు



**నాగర్ కర్నూల్ : జులై 26 ప్రజా జ్యోతి** నాగర్? కర్నూల్? జిల్లా కలెక్టర్ బాదావత్ సంతోష్ మాతృమూర్తి శాంతమ్మ గత రెండు రోజుల క్రితం తుది శ్వాస వదిలారు. స్వగ్రామమైన జనగామ జిల్లా సూరారంలో శనివారం ఉదయం నాగర్ కర్నూల్ జిల్లా తెలంగాణ యూనియన్ ఆఫ్ వర్కింగ్ జర్నలిస్ట్(హెచ్జ143)నాయకులు కలెక్టర్ బాధావత్ సంతోష్ ను పరామర్శించి ఆయన తల్లి శాంతమ్మ చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులు అర్పించారు.నాగర్ కర్నూల్ జిల్లా కలెక్టర్ బాదావత్ సంతోష్ ను పరామర్శించిన వారిలో టియుడబ్ల్యూజే (హెచ్ 143) రాష్ట్ర సహాయ కార్యదర్శి అబ్దుల్లా ఖాన్,"అడుగు" డిజిటల్ మీడియా చీఫ్ ఎడిటర్ డాక్టర్ మార్గం లక్ష్మీ నారాయణ,అడుగు డిజిటల్ మీడియా ఎగ్జిక్యూటివ్ డైరెక్టర్ మార్గం సాయి సందీప్ తేజ, తెలంగాణ యూనియన్ ఆఫ్ వర్కింగ్ జర్నలిస్ట్ (హెచ్ 143) నాగర్ కర్నూల్ జిల్లా అధ్యక్షుడు మునగాల చంద్రశేఖర్,శ్రీనివాసులు,శేఖరాచారి, కొల్లాపూర్ సత్యనారాయణ,మహమ్మద్ సాజిద్, పులిజాల బాలస్వామి తదితరులు సంతాపం తెలిపారు.

## బాలాజీ నగర్ కాలనీలో రోడ్లు అధ్వానం.



**దేవరకద్ర జులై 26 ప్రజా జ్యోతి** మండల కేంద్రంలో స్థానిక బాలాజీ నగర్ కాలనీలో రోడ్లు పూర్తిగా అధ్వానంగా ఉన్నాయని నడవడానికి కూడా ఇబ్బందికరంగా ఉన్నది అని ఆ కాలనీ ప్రజలు అంటున్నారు. గత వారం నుంచి కురుస్తున్న వర్షానికి రోడ్లు మురికి కుంటల తయారై కనీసం ఇంటికి వెళ్ళడానికి కూడా ఇబ్బందికరంగా ఉన్నారని ప్రజలు అంటున్నారు. మా కాలనీ గురించి అధికారులకు ఎన్నిసార్లు చెప్పినా కూడా ఎవరు పట్టించుకోవడంలేదని ప్రజలు ఆరోపణలు చేస్తున్నారు. ఇప్పటికైనా ప్రజా ప్రతినిధులు అధికారులు శ్రద్ధ తీసుకొని మా కాలనీలో మట్టి రోడ్డు వేసినందుకు చర్యలు తీసుకోవాలని ప్రజలు ముక్తకంఠంతో కొరు తున్నారు.

## ?వ్యవసాయ మార్కెట్ కొరకు స్థల పరిశీలన



**?అడ్డాకుల, జూలై 26(ప్రజా జ్యోతి)** అడ్డాకుల మండలంలోని కాటవరం దగ్గర దేవరకద్ర నియోజకవర్గ శాసనసభ్యులు మధుసూదన్ రెడ్డి ఆదేశానుసరం నూతన వ్యవసాయ మార్కెట్ నిర్మాణం కొరకు స్థలాన్ని జిల్లా మార్కెటింగ్ అధికారులు శనివారం పరిశీలించారు. జిల్లా మార్కెటింగ్ అధికారులు మండల తహసీల్దార్ శేఖర్, కాంగ్రెస్ నాయకులు నాగిరెడ్డి, శ్రీహరి, దశరథ రెడ్డి, వేగనాథ్, శేఖర్ రెడ్డి, నాయకులు పాల్గొన్నారు.

# సీజనల్ వ్యాధులు వ్యాప్తి చెందకుండా ముందస్తు జాగ్రత్త చర్యలు చేపట్టాలి





:జిల్లా కలెక్టర్ బి.ఎం.సంతోష్

**గద్వాల జూలై 26(ప్రజా జ్యోతి ప్రతినిధి):**వర్షాకాలం సీజనల్ వ్యాధులు వ్యాప్తి చెందకుండా ముందస్తు జాగ్రత్త చర్యలు చేపట్టాలని జిల్లా కలెక్టర్ బి.యం సంతోష్ అధికారులను ఆదేశించారు. శనివారం ఇటిక్యాల మండలంలోని కొండేర్ గ్రామంలో ఆరోగ్య ఉప కేంద్రాన్ని జిల్లా కలెక్టర్ బి. యం.సంతోష్ ఆకస్మిక తనిఖీ చేశారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, వర్షాకాలంలో సీజనల్ వ్యాధులు ప్రబలే అవకాశం ఉన్నందున అప్రమత్తంగా ఉండాలని అధికారులను ఆదేశించారు. ఆస్పత్రిలో పారిశుధ్య నిర్వహణ పకడ్బందీగా చేపట్టలని తెలిపారు. ఆశ వర్కర్ల దగ్గర అన్ని రకాల మందులు జ్వరం, దగ్గు సీజనల్ వ్యాధులకు సంబంధించిన అవసరమైన మందులు అందుబాటులో ఉంచుకోవాలన్నారు.సీజనల్ వ్యాధుల నియంత్రణ కొరకు గ్రామాల్లో నీరు నిలిచి ఉండే ప్రదేశాల్లో దోమలు పెరగకుండా కిరోసిన్ చల్లడం,దోమల మందు కొట్టడం,బ్లీచింగ్ పౌడర్, ఆయిల్ బాల్స్ వేయడం వంటి ముందస్తు జాగ్రత్తలు తీసుకోవాలని సూచించారు. వైద్యశాఖ అధికారులు స్థానిక సంస్థల అధికారులతో సమన్వయం చేసుకుంటూ గతంలో అధిక కేసులు వచ్చిన ప్రాంతాల్లో పారిశుద్ధ నిర్వహణ పట్ల ప్రత్యేక శ్రద్ధ తీసుకోవాలన్నారు. అత్యవసర పరిస్థితి ఏర్పడినప్పుడు,గర్భిణులను వెంటనే సురక్షితంగా జిల్లా ఆసుపత్రికి తరలించాలని అన్నారు.ప్రజలు కాచిన వేడి నీటిని తాగాలని,ప్రాంగణాన్ని పరిశుభ్రంగా ఉంచుకోవాలని ఆయన కోరారు.ప్రజలకు మెరుగైన వైద్య సేవలు అందించేందుకు అధికారులు,సిబ్బంది తమ విధులను సమర్థవంతంగా నిర్వర్తించాలన్నారు.అనంతరం కలెక్టర్ కొండేర్ గ్రామంలో మంజూరైన ఇందిరమ్మ ఇళ్ల నిర్మాణ పనుల పురోగతిని క్షేత్రస్థాయిలో పరిశీలించారు.గ్రామానికి మంజూరైన 32 ఇండ్లలో 22 ఇండ్లు బేస్మెంట్ స్థాయిలో నిర్మాణంలో ఉండగా,మిగిలిన 10 ఇండ్లు మార్కింగ్ దశలో ఉన్నాయని అధికారులు కలెక్టర్‌కి వివరించారు.దీనిపై స్పందించిన కలెక్టర్, ఇండ్ల నిర్మాణ పనులు మరింత వేగవంతంగా జరగాలని ఆదేశించారు. లబ్ధిదారులను ప్రోత్సహిస్తూ ఇండ్ల నిర్మాణం త్వరితగతిన పూర్తి చేయాలని,ప్రభుత్వం అమలు చేస్తున్న గృహ నిర్మాణ పథకం ప్రయోజనాలు ప్రజలకు సమయానికి అందేలా చర్యలు తీసుకోవాలన్నారు.ఈ కార్యక్రమంలో స్పెషల్ డిప్యూటీ కలెక్టర్ శ్రీనివాస రావు, జిల్లా వైద్య అధికారి సిద్దప్ప, డాక్టర్ రాధిక, హౌసింగ్ డి.ఈ శ్రీనివాసులు, పంచాయితీ సెక్రటరీ, ఇంజినీరింగ్ అధికారులు తదితరులు పాల్గొన్నారు.

# పీడిత తాడిత ప్రజల సమస్యల పరిష్కారానికై రాజీలేని పోరాటాలకు సిద్ధం కండి

సీపీఐ రాష్ట్ర సమితి సభ్యులు ఎస్ ఎండి. ఫయాజ్



**చిన్నంబావి మండలం. జూలై26 (ప్రజా జ్యోతి)** పేద ప్రజల అభ్యున్నతి కోసం వాళ్ళ సమస్యల పరిష్కారం కోసం నిరంతరం పోరాటాలకు సిద్ధం కావాలని సిపిఐ రాష్ట్ర సమితి సభ్యులు ఎస్ఎండి ఫయాజ్ పిలుపునిచ్చారు. కొల్లాపూర్ పట్టణంలో ఏర్పాటు చేసిన కొల్లాపూర్ సిపిఐ సమితి సమావేశంలో ఆయన పాల్గొని ప్రసంగించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ కమ్యూనిస్టు పార్టీ 100 సంవత్సరాల చరిత్రలో నిత్యం ప్రజలకై ప్రజల మధ్యలో ఉంటూ నోరులేని ప్రజల హక్కుల కోసం ఉద్యమిస్తున్న ఏకైక పార్టీ భారత కమ్యూనిస్టు పార్టీ సిపిఐ అన్నారు. నేడు దేశంలో సంపదంత సంపన్నుల చెంతకే చేరుతూ డబ్బున్న వాడు మరింత ఉన్నవాడుగా ఎదుగుతూ లేనివాడు రోజురోజుకు మరింత పేదవాడిగా పేదరికంలో మగ్గుతున్నటువంటి ఈ దశలో సమాజంలో మనుషులంతా సమానంగా ఉండాలని అందుకోసమే ప్రతి ఉద్యమంలో సిపిఐ ఎర్రజెండా పాల్గొంటుందని వారు తెలిపారు. కొల్లాపూర్ లోని అన్ని గ్రామాల్లో పార్టీని బలోపేతం చేయాలని ఆగస్టు ఒకటి, రెండు తేదీల్లో సిపిఐ నాగర్ కర్నూల్ జిల్లా మూడవ మహాసభలు కల్వకుర్తి పట్టణంలో జరుగుతున్నాయి. ఆ సందర్భంగా ఒకటవ తేదీన జరిగే బహిరంగ సభకు ఈ ప్రాంతం నుండి ప్రజలు పెద్ద ఎత్తున వేలాదిగా తరలిరావాలని ఆయన పిలుపునిచ్చారు. అంతరాలు లేని సమాజ నిర్మాణమే ధ్యేయంగా పార్టీ కార్యకర్తలు నాయకులు శ్రేయోభిలాషులు శ్రమించి పనిచేయాలని ఫయాజ్ పిలుపునిచ్చారు. ఈ సమావేశానికి ఎండి యూసుఫ్ అధ్యక్షత వహించగా సిపిఐ కొల్లాపూర్ మండల కార్యదర్శి తుమ్మల శివుడు కార్యక్రమాల సమీక్షించి భవిష్యతి కార్యక్రమాలను వివరించారు. ఈ కార్యక్రమంలో సిపిఐ జిల్లా సమితి సభ్యులు గుర్రపు కురుమయ్య, కోడేరు మండల పార్టీ కార్యదర్శి తప్పేట కిరణ్ కుమార్, మండల నాయకులు జంగం శివుడు, సింగోటం శాఖ నూతన కార్యదర్శి ఎల్లపోగా చందు, పిజ్జా శివ శంకర్, ఎండి ఖాజా మైనుద్దీన్, జూగుట శంకర్, మాసనపల్లి అలివేలమ్మ, గనియారి వెంకటస్వామి, తదితరులు పాల్గొన్నారు.

## నాణ్యత ప్రమాణాలు,పరిశుభ్రత పాటించని హొటళ్ల యజమానులు

అధికారుల తనిఖీలో బయటపడ్డ అపరిశుభ్రత

ఆల్ఫా హొటల్ నిర్వాహకుడికి

రూ. ఐదు వేల జరిమానా



**జడ్చర్ల జూలై 26 (ప్రజా జ్యోతి)** జడ్చర్ల పట్టణంలోని పలు హొటళ్ల యజమానులు తినుబండారాల తయారీలో నాణ్యత ప్రమాణాలు పాటించడం లేదు. పరిశుభ్రత చర్యలు చేపట్టడం లేదు. లాభాపేక్షనే లక్ష్యంగా పెట్టుకున్న కొన్ని హొటళ్ల యజమానులు అపరిశుభ్రత వాతావరణంలో తినుబండారాలను తయారు చేసి విక్రయిస్తూ ప్రజల ప్రాణాలతో చెలగాట మాడుతున్నారు. జడ్చర్ల మున్సిపాలిటీ పరిధిలోని నేతాజీ చౌరస్తాలో గల అల్ఫా హొటల్ ను శనివారం మున్సిపల్ అధికారులు తనిఖీ చేయడంతో హొటళ్ల లోని అపరిశుభ్రత వాతావరణం బట్టబయలైంది. ఆ హొటల్లో పరిశుభ్రత పాటించకుండా అపరిశుభ్రత వాతావరణంలో తినుబండారాలను తయారు చేసినందుకు మున్సిపల్ శానిటరీ ఇన్స్పెక్టర్ నరేష్ హొటల్ నిర్వాహకుడు గోరేటి సూరికి ఐదు వేల రూపాయలు జరిమానా విధించారు. సూరికి జరిమానా విధించి పట్టణంలో అలాంటి నిర్లక్ష్యానికి పాల్పడుతున్న హొటళ్ల యజమానులకు శానిటరీ ఇన్స్పెక్టర్ మొదటి హెచ్చరిక జారీ చేశారు. ఈ సందర్భంగా ఆయన పత్రికా విలేఖరులతో మాట్లాడుతూ పట్టణంలో ఆహార పదార్థాలు తయారు చేయడంలో నిర్లక్ష్యం వహిస్తున్న హొటల్ యజమాన్యాలు, రాబోయే వర్షాకాలంలో తగు జాగ్రత్తలు తీసుకోవాలని, ప్రజలను రోగాల బారిన పడకుండా కాపాడాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో వార్డు ఆఫీసర్ కృష్ణారెడ్డి, శానిటరి జవాన్, ప్రకాష్ తదితర మున్సిపల్ సిబ్బంది పాల్గొన్నారు.


## నారాయణపేటకు తరలిన బిజెపి నాయకులు



**నర్వ జూలై 25( ప్రజాజ్యోతి )** నారాయణపేట జిల్లా కేంద్రంలో జరుగునున్న బిజెపి సభకు శనివారం నారో మండల కేంద్రము నుండి బిజెపి రాష్ట్ర కార్యవర్గ సభ్యులు బొంగుల లక్ష్మీకాంతరెడ్డి రెడ్డి ఆధ్వర్యంలో ప్రత్యేక వాహనాలు బయలుదేరారు, బిజెపి రాష్ట్ర పార్టీ నూతన అధ్యక్షులుగా, మహబూబ్నగర్ ఎంపీ డీకే అరుణ విచ్చేస్తున్న శుభ సందర్భంగా జరిగిన సన్మాన కార్యక్రమం

సభకు భారీ ఎత్తున నర్వ మండలం నుండి బిజెపి నాయకులు కార్యకర్తలు ప్రత్యేక వాహనాలలో తరలి వెళ్లారు, ఈ కార్యక్రమంలో మండల బిజెపి పార్టీ అధ్యక్షులు అజిత సింహారెడ్డి, నరేందర్ రెడ్డి, వావిళ్ళ రవికుమార్ రెడ్డి, ఆయా గ్రామాల బిజెపి కార్యకర్తలు నాయకులు పాల్గొన్నారు

# హరిజనవాడ జడ్.పి.హెచ్.ఎస్ లో డిజిటల్ తరగతులు ప్రారంభం





**వనపర్తి టౌన్, జూలై 26 (ప్రజా జ్యోతి):** వనపర్తి పట్టణంలోని హరిజనవాడ ప్రాథమిక పాఠశాలలో డిజిటల్ తరగతులను హరిజనవాడ హెచ్ఎం చంద్రశేఖర్, ఎస్సీ ఎస్టీ విజిలెన్స్ మానిటరింగ్ కమిటీ మెంబర్ ద్యారపోగు వెంకటేష్ లు కలిసి శనివారం ప్రారంభించారు. డిజిటల్ తరగతుల కోసం 11 వేల రూపాయల స్మార్ట్ టీవీని ఉపాధ్యాయురాలు నవనీత వారి మిత్రులు హనీష్, భాస్కర్, శ్యామల పాఠశాలకు బహుకరించారు. అదే విధంగా విద్యార్థులకు ప్రభుత్వం నుండి వచ్చిన స్కూల్ డ్రెస్సు పుస్తకాలు విద్యార్థులకు పంపిణీ చేశారు. పాఠశాలలో విద్యార్థులకు డిజిటల్ టీవీ నిర్వహించడానికి బాగా ఉపయుక్తంగా ఉంటుందని ప్రభుత్వ పాఠశాలలో డిజిటల్ టీవీ ద్వారా విద్యార్థులకు పాఠాలు చెప్పడం ద్వారా విద్యార్థులకు సులువుగా నేర్చుకోవడానికి వీలవుతుందని ఆమె పేర్కొన్నారు. స్మార్ట్ టీవీని బహుకరించిన ఉపాధ్యాయురాలు నవనీతని అలాగే వారి మిత్ర బృందాని పాఠశాల హెచ్ఎం జి రంగస్వామి ఆధ్వర్యంలో శాలువాలు కప్పి ఘనంగా సన్మానించారు. సన్మానించిన వారిలో చంద్రశేఖర్, ఎస్సీ ఎస్టీ విజిలెన్స్ మానిటరింగ్ కమిటీ మెంబర్ ద్యారపోగు వెంకటేష్, టి. వెంకటేశ్వర్లు, జి. హుస్సేన్, వసంత, హ్యూమన్ రైట్స్ కమిషన్ రాష్ట్ర నాయకులు జి టి శ్యామ్, ఎన్ ఎస్ యు ఐ జిల్లా అధ్యక్షులు శ్రీకాంత్, 5 వ వార్డు కాంగ్రెస్ నాయకులు ఈరపోగు శ్రీనివాసులు, యూత్ కాంగ్రెస్ నాయకులు ఈరపోగు అంజి, దిలీప్, విద్యార్థి నాయకులు భాను, శివ, సుకుమార్ పాల్గొన్నారు. ప్రాథమిక పాఠశాలలో నెలకొన్న పలు సమస్యలను వనపర్తి ఎమ్మెల్యే తూడి మేఘా రెడ్డి, జిల్లా కలెక్టర్ దృష్టికి తీసుకువెళ్లి పరిష్కరిస్తామని ఎస్సీ ఎస్టీ విజిలెన్స్ మానిటరింగ్ కమిటీ మెంబర్ ద్యారపోగు వెంకటేష్, ఎన్ ఎస్ యు ఐ జిల్లా నాయకులు శ్రీకాంత్ లు తెలిపారు.

# రిపోర్టర్ తోకల సురేష్ కు టీయూడబ్ల్యూజే (ఐజేయు) నాయకుల అంతిమ వీడ్కోలు

**పెబ్బేరు, జూలై 26 (ప్రజా జ్యోతి):** శ్రీరంగాపూర్ మండల కేంద్రానికి చెందిన రిపోర్టర్ తోకల సురేష్ శనివారం ఉదయం ప్రమాదవశాత్తు విద్యుత్ షాక్ తో మరణించారు. ఈ విషాద సంఘటన తెలుసుకున్న టియుడబ్ల్యూజే (ఐజేయు) రాష్ట్ర, జిల్లా కమిటీ నాయకులు, పెబ్బేరు, శ్రీరంగాపూర్ ప్రెస్ క్లబ్ సభ్యులు పెబ్బేరు లోని ఆయన నివాసంలో అంతిమయాత్రలో పాల్గొని వీడ్కోలు పలికారు. యూనియన్ రాష్ట్ర కార్యదర్శి మధు గౌడ్, జిల్లా అధ్యక్ష, ప్రధాన కార్యదర్శులు మాధవరావు, రాజు, తదితర సభ్యులు సురేష్ కుటుంబ సభ్యులను పరామర్శించారు. సురేష్ మృతికి ప్రగాఢ సానుభూతిని తెలుపుతూ శ్రద్ధాంజలి ఘటించారు. ఆ కుటుంబానికి అండగా ఉంటామని హామీ ఇచ్చారు. సురేష్ కుమారులకు ప్రైవేటు స్కూల్ యాజమాన్యాలతో మాట్లాడి ఉచిత విద్య అందించేందుకు కృషి చేస్తామని హామీ ఇచ్చారు. అంతిమ సంస్కారాల నిమిత్తం ఆర్థిక చేయూతగా రూ. 5 వేల రూపాయల ఆర్థిక సహాయాన్ని కుటుంబ



సభ్యులకు అందజేశారు. ఈ కార్యక్రమంలో పెబ్బేరు ప్రెస్ క్లబ్ అధ్యక్షుడు, ఎలక్ట్రానిక్ మీడియా సంఘం జిల్లా ఉపాధ్యక్షుడు బాలవర్ధన్, జిల్లా కోశాధికారి మణ్యం, ఉపాధ్యక్షుడు గోరటి రమేష్, నియోజకవర్గ అధ్యక్ష, ప్రధాన కార్యదర్శులు విజయ్, బాలరాజు, వనపర్తి పట్టణ అధ్యక్షులు తైలం అరుణ్ రాజ్, జర్నలిస్టు నాయకులు రవికాంత్, రమేష్, ప్రకాష్, రాజేంద్రప్రసాద్, కిరణ్ కుమార్ గౌడ్, వేణు, నరేష్, రంగస్వామి, శివ, తదితరులు పాల్గొన్నారు.

# ప్రభుత్వ ఎస్.సి, బి. సి.బాలికల వసతి గృహంలను తనిఖీ చేసిన కలెక్టర్

**మహబూబ్ నగర్ జూలై 26 ( ప్రజా జ్యోతి జిల్లా ప్రతినిధి** జిల్లా కేంద్రంలో కలెక్టర్ క్యాంప్ ఆఫీస్ సమీపంలోని గల ప్రభుత్వ బి.సి.బాలికల వసతి గృహం, ప్రభుత్వం ఎస్. సి .డి.డి బాలికల వసతి గృహలను శనివారం రాత్రి జిల్లా కలెక్టర్ విజయేందిర బోయి ఆకస్మికంగా తనిఖీ చేశారు.



ప్రభుత్వ బి.సి.బాలికల వసతి గృహం లో జిల్లా కలెక్టర్ పదవ తరగతి విద్యార్థినిలతో మాట్లాడి వసతి గృహం లో భోజనం, వసతులు గురించి తెలుసుకున్నారు. పదవ తరగతి లో బాగా చదివి మంచి మార్కులతో ఉత్తీర్ణులు కావాలని అన్నారు వంట గది, స్టోర్ రూం పరిశీలించారు. విద్యార్థుల కోసం వండిన భోజనాన్ని పరిశీలించారు. విద్యార్థులకు మెనూ ప్రకారం భోజనం అందిస్తున్నారా అని ఆరా తీశారు. విద్యార్థులతో మాట్లాడి మీకు ఇంకా ఏమైనా సమస్య లు ఉన్నాయా అడిగారు. వసతి గృహం లో వాటర్ సమస్య ఉందని, డార్మెంటరీ లో లీకేజ్ సమస్య ఉందని తెలిపారు. తక్షణమే సమస్యను పరిష్కారం చేస్తానని విద్యార్థినిలకు కలెక్టర్ తెలిపారు. సి.సి.టి.వి కెమెరాలు కలెక్టర్ పరిశీలించారు. అనంతరం ఎస్.సి.డి.డి. బాలికల వసతి గృహం తనిఖీ చేశారు. విద్యార్థినులతో కలెక్టర్ మాట్లాడి సౌకర్యాలు, ఎలా చదువుతున్నారు అడిగి తెలుసుకున్నారు. వసతి గృహాలలో వార్డెన్ ఎవ్వరూ సమయం కు లేక పోవడం పట్ల కలెక్టర్ ఆగ్రహం వ్యక్తం చేశారు.

## గరుడ వాహనంపై శ్రీదేవి భూదేవి సమేత చెన్నకేశవ స్వామి ఊరేగింపు..

**దేవరకద్ర, జూలై 26 (ప్రజా జ్యోతి** శ్రావణమాసం తొలి




శనివారం సందర్భంగా కౌకుంట్ల మండల కేంద్రంలో శ్రీ చెన్నకేశవ స్వామి శ్రీదేవి భూదేవి, సమేతంగా గరుడ వాహన సేవతో భజన బృందంతో గ్రామ పురవీధులలో ఊరేగింపుతో దర్శనమిస్తూ బయలుదేరారు. ఈ సందర్భంగా ప్రత్యేక పుష్పాలతో అలంకరించిన గరుడ వాహనంపై శ్రీదేవి భూదేవి సమేత చెన్నకేశవ స్వామి భక్తులకు దర్శనమిచ్చారు. శనివారం కౌకుంట్ల మండల పురవీధుల్లో భక్తుల గోవిందా నామస్మరణలతో గరుడోత్సవం చూసేందుకు భక్తులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో కౌకుంట్ల మండల ప్రజలు, భక్తులు, చెన్నకేశవ స్వామి భజన మండలి సభ్యులు ,తదితరులు పాల్గొన్నారు.

## దుందుభి వాగులో కొట్టుకుపోయి మృతిచెందిన వృద్ధుడు



**నాగర్ కర్నూల్: జూలై 26 ప్రజా జ్యోతి** వరుసగా కురుస్తున్న ముసరు వర్షాలకు దుందుభి వాగు ఉధృతంగా ప్రవహిస్తోంది.ఈ నేపథ్యంలో ఓ వృద్ధుడు దుందుభి వాగు దాటుతుండగా ప్రమాదవశాత్తు కొట్టుకుపోయి మృత్యువాత పడ్డాడు. ఈ ఘటన శనివారం ఉదయం చోటు చేసుకుంది. తెలకపల్లి మండల పరిధిలోని గౌరారం గ్రామానికి చెందిన కురువ సొంటె పెద్ద జంగయ్య (65) వంగూర్ మండల పరిధిలోని పోతిరెడ్డిపల్లి వద్ద ఉన్న తన కుమార్తె వద్దకు వెళ్లేందుకు వాగు దాటుతున్న క్రమంలో కాలుజారి వాగులో పడి గల్లంతయ్యాడు.స్థానికులు గుర్తించి వెంటనే తనను కాపాడే ప్రయత్నం చేసినప్పటికీ అప్పటికే మృతి చెందాడు.పోలీసులు కేసు నమోదు చేసి దర్యాప్తు జరుపుతున్నారు.

## శ్రీపురంలో దోమల నివారణకు ఫాగింగ్ నిర్వహణ



**నాగర్ కర్నూల్ : జూలై ప్రజా జ్యోతి** నాగర్ కర్నూల్ మండలం శ్రీపురం గ్రామంలో శనివారం దోమల నివారణకు జిల్లా వైద్య ఆరోగ్యశాఖ, పంచాయతీరాజ్ శాఖ సంయుక్తంగా ఫాగింగ్ కార్యక్రమాన్ని నిర్వహించారు.గ్రామంలో దోమకాటు వ్యాధులు నివారణ మరియు పరిశుభ్రత కార్యక్రమంలో భాగంగా ఫాగింగ్ కార్యక్రమాన్ని గ్రామంలోని అన్ని వార్డులలో నిర్వహించినట్లు ఆరోగ్య కార్యకర్త ఏ.రాజవర్ధన్ రెడ్డి తెలిపారు.కార్యక్రమంలో గ్రామ పంచాయతీ కార్యదర్శి బొల్లె దేవేందర్,హెల్త్ అసిస్టెంట్ శ్రీనివాసులు,ఆశా కార్యకర్తలు కవిత, బాలమణి, పంచాయతీ సిబ్బంది యూసుఫ్,గ్రామస్తులు తదితరులు పాల్గొన్నారు.

# సైబర్ నేరాలపై ప్రజలు అప్రమత్తంగా ఉండాలి

సైబర్ నేరాలు ఎన్నో రకాలు అన్నిటిని ప్రజలు దృష్టిలో పెట్టుకోవాలి
జిల్లా ఎస్పీ డి.జానకి

**మహబూబ్ నగర్ బ్యూరో( ప్రజా జ్యోతి) జులై 26:** ప్రస్తుత సమాజంలో సైబర్ నేరాలు రకరకాలుగా అధికమయ్యే ప్రాబల్యం ఎక్కువగా ఉంది కాబట్టి ప్రజలందరూ అప్రమత్తంగా ఉండాలని జిల్లా ఎస్పీ డి.జానకి శనివారం నాడు జిల్లా పోలీస్ కార్యాలయంలో ఒక ప్రకటనలో తెలిపారు. సైబర్ నేరానికి గురైతే 1930 నెంబర్ కి ఫోన్ చేయాలని అన్నారు. ఈ వారంలోనే జిల్లాలోని సైబర్ క్రైమ్ సుమారుగా 22 ఫిర్యాదులు నమోదు అయినట్లు ఆమె తెలిపారు. సోషల్ మీడియా ఫ్రాడ్ జాబ్స్ ఫ్రాడ్ లోన్ ఫ్రాడ్ ఇన్వెస్ట్మెంట్ ఫ్రాడ్ క్రెడిట్ కార్డు నెంబర్ చెప్పండి అని రకరకాలుగా ఫోన్ కాల్స్ వస్తాయి కాబట్టి ప్రజలందరూ అప్రమత్తంగా ఉండాలని తెలిపారు. సైబర్ క్రైమ్ పై ప్రత్యేక బృందం ఏర్పాటు చేసి పర్యవేక్షణ బాధ్యతలకు సత్వర న్యాయం అందించే దిశగా కృషి చేస్తుంది అన్నారు. ఆధునిక సమాజంలో సైబర్ నేరాల నేరగాళ్లు అమాయకులను బురిడీ కొట్టిస్తూ డబ్బు దోచుకుంటున్న సందర్భంలో ప్రజలు అప్రమత్తతో వ్యవహరించాలని ఎలాంటి అత్యాశతో డబ్బులను పోగొట్టుకోకుండా ఉండాలని అన్నారు.గతవారం జిల్లా సైబర్ క్రైమ్ బృందానికి వచ్చిన ఫిర్యాదులపై వివరించారు. ఈవారం జిల్లా సైబర్ క్రైమ్ బృందానికి 22 ఫిర్యాదులు అందాయని అందులో డబ్బు అత్యాశతో ప్రజలు తక్కువ సమయంలో ఎక్కువ డబ్బులు సంపాదించాలనే ఆలోచనతో ఉన్న వారిని సైబర్ క్రైమ్ నేరగాళ్లు ఉచ్చులోకి దించుతూ వారి డబ్బును కాజేస్తున్నారని తెలిపారు. ప్రస్తుత సమాజంలో జరుగుతున్న నూతన సైబర్ క్రైమ్ పద్ధతులు ఇన్వెస్ట్మెంట్ ఫ్రాడ్ జాబ్ ఫ్రాడ్, క్రెడిట్ కార్డు డెబిట్ కార్డు ఫ్రాడ్, సోషల్ మీడియా ఫ్రాడ్, లోన్ ఫ్రాడ్ లాంటివి జరుగుతున్నాయని వాటి వల్ల ప్రజలు అప్రమత్తంగా ఉండాలని తెలిపారు. గతవారం మహబూబ్ నగర్ జిల్లాలో నమోదైన పలు ఫిర్యాదుల వివరాలు. .జడ్చర్ల టౌన్ పిఎస్: కార్డ్ లిమిట్ పెంపు మోసం ఒక అనుమానితుడు బాధితునికి యాక్సిస్ బ్యాంక్ నుండి క్రెడిట్ కార్డ్ లిమిట్ పెంచుతామని చెప్పి కాల్ చేశాడు. ఈ సమయంలో బాధితుడు ఒక (ఒన్ టైమ్ పాస్వర్డ్) అందుకున్నాడు. అదే %ాా% ను అనుమానితుడికి చెప్పిన బాధితుని క్రెడిట్ కార్డ్ నుండి రూ.50,225 డెబిట్ అయినట్లు తెలిపారు. .బాలానగర్ పోలీస్ స్టేషన్ పరిధిలో గత 20 రోజులుగా 7 డేస్ లోన్ యాప్ల మోసపూరితంగా నాకు తెలియకుండా నా ఖాతాలో డబ్బులు జమ చేయడం జరిగింది. అనంతరం వాట్సాప్ సంప్రదించి బెదిరింపు సందేశాలు పంపుతూ నా ఫోటోలు మార్ఫ్ చేసిన ఫోటోలను కుటుంబ సభ్యులకు పంపిస్తామని భయపెట్టారు.మొదట భయంతోనే నేను డబ్బులు చెల్లించాను. ప్రస్తుతం మళ్లీ డబ్బు డిమాండ్ చేస్తూ డబ్బు చెల్లించకపోతే ఫోటోలు పంపిస్తామని బెదిరిస్తున్నారు. నన్ను ఈ మోసు నుండి వెంటనే రక్షించగలరని అన్నారు అని బాధితులు తెలిపారు వన్ టౌన్ పరిధి: ఆన్లైన్ ఫ్రాడ్ ఫేస్బుక్ ప్రకటన ద్వారా మోసం: ఫేస్బుక్లో నటరాజ్ పెన్సిల్స్ జాబ్ ఆఫర్ అనే ప్రకటనను చూసిన బాధితుడు ప్రకటన ఇచ్చిన నంబర్కు కాల్ చేశాడు. ఉద్యోగం ఇస్తామని పెన్సిల్ ప్యాకింగ్ చెయ్యాలని చెప్పారు. అయితే



జాబ్ కోసం ఐడీ కార్డు గేట్ పాస్ పేరుతో రూ.5,150/- చెల్లించాల్సిందిగా చెప్పారు. ఇంకా డబ్బు అడుగుతుండటంతో మోసమని గ్రహించిన బాధితుడు సైబర్ క్రైమ్ హెల్ప్లైన్ 1930 కు ఫిర్యాదు చేసిందని ఆమె అన్నారు. వన్ టౌన్ పిఎస్ పరిధి నందు టెలిగ్రామ్ ట్రేడింగ్ స్కాం: టెలిగ్రామ్లో స్కామర్లు ప్రీపెయిడ్ టాస్క్ పేరిట మోసం చేశారు. రూ.15,000 చెల్లిస్తే 30% లాభం వస్తుందని ఆశ చూపించారు. బాధితురాలు ఈ డబ్బు తన భర్త ఇచ్చిన పిల్లల స్కూల్ ఫీజుగా చెల్లించారు. కానీ డబ్బు పంపిన మళ్లీ లెవెల్-2 టాస్క్ పేరిట ఇంకో మొత్తాన్ని అడుగుతున్నారు. మొత్తంగా బాధితురాలు మోసపోయారు. తెలిపారు. .జడ్చర్ల: ఆన్లైన్ లాటరీ మోసం వాట్సాప్లో కేరళ స్టేట్ లాటరీ అనే లింక్ను ఓ బాధితుడు క్లిక్ చేసిన మీరు రూ.5 లక్షల లాటరీ గెలిచారు అని మోసగాళ్లు మోసం చేశారని గెలుపుని నిర్ధారించేందుకు ముందుగా రూ.4,999 చెల్లించాలని చెప్పగా బాధితుడు చెల్లించారు. అనంతరం మళ్లీ సమస్యలు చెప్పి రూ.12,500 అదనంగా చెల్లించాలని డిమాండ్ చేయడంతో బాధితుడు మొత్తం రూ.40,300 వరకు చెల్లించారు. చివరికి ఇది మోసం అని తెలుసుకున్నారని ఆమె అన్నారు. .దేవరకద్ర: పేరుమార్పి మోసం (ఇంపర్సనేషన్) బాధితురాలికి ఫోన్ చేసి మీ భర్తను కేసు మీద అరెస్ట్ చేశాం, డబ్బులు పంపకపోతే జైలు శిక్ష పడుతుంది అని మోసగాళ్లు బెదిరించారు. బాధితురాలు భయంతో రూ.10,000 పంపించారని అన్నారు. .జడ్చర్ల టౌన్ పిఎస్ పరిధి నందు బాధితుడికి పీఎం కిసాన్ ఏ పిక్ ఫైల్ డౌన్లోడ్ చేసుకోవడం వలన, బాధితుడి మొబైల్ స్క్రీన్ షేర్ అయినందున 19000/- రూపాయల నగదు పోయింది తెలిపారు. వీరందరూ జిల్లా సైబర్ కార్యాలయంలో 1930 లేదా వెబ్సైట్ నందు ఫిర్యాదు చేయగా జిల్లా పోలీస్ యంత్రాంగం తక్షణమే స్పందించి వారి అకౌంట్లో ఉన్న డబ్బులను సాధ్యమైనంత వరకు ఫ్రీజ్ చేయడం జరిగిందని తెలిపారు. అందుకే బాధితులు సైబర్ నేరగాళ్లకు మోసపోయామని గ్రహించిన వెంటనే గోల్డెన్ హవర్ గంటలోపు స్పందించి 1930 లేదా సైబర్ క్రైమ్ వెబ్సైట్ నందు లాగిన్ చేసి ఫిర్యాదు చేయాలని తెలిపారు. ప్రస్తుత సమాజంలో జరుగుతున్న నేరాలపై ఎప్పటికప్పుడు సైబర్ క్రైమ్ సిబ్బంది అవగాహన సదస్సులను ఏర్పాటు చేస్తూ ప్రజలను చైతన్య పరచడం జరుగుతుందని, వీలైనంతవరకు అప్రమత్తతో ఉంటూ ప్రజలు సైబర్ నేరగాళ్లకు మోసపోకుండా ఉండాలని ఆమె తెలిపారు.

## ప్రొఫెసర్ ఎంత పనిచేశాడో...

**హైదరాబాద్ :** హైదరాబాద్ జేఎన్టీయూలో ఓ ప్రొఫెసర్ చేసిన పొరపాటుతో 138 మంది విద్యార్థులు తమ చివరి సెమిస్టర్ పరీక్షల్లో ఫెయిల్ అయ్యారు. ఎన్విరాన్మెంటల్ ఇంపాక్ట్ అసెస్మెంట్ సబ్జెక్టు జవాబు పత్రాలను తప్పు ప్రశ్నపత్రంతో దిద్దడమే దీనికి కారణం. ఓ విద్యార్థి ఫిర్యాదుతో తప్పును గుర్తించిన అధికారులు, సరిచేసిన ఫలితాలను ప్రకటించారు. దీంతో ఫెయిల్ అయిన విద్యార్థులందరూ ఉత్తీర్ణులయ్యారు, అయితే ప్రొఫెసర్ నిర్లక్ష్యంపై విద్యార్థులు, వారి తల్లిదండ్రులు ఆగ్రహం వ్యక్తం చేశారు.హైదరాబాద్ జేఎన్టీయూలో ఓ ప్రొఫెసర్ చేసిన చిన్న తప్పు కారణంగా మూడు కాలేజీలకు చెందిన 138 మంది విద్యార్థులు ఫెయిల్ అయ్యారు. పరీక్షా ఫలితాలు ఆలస్యంగా వెలువడటం, అందులోనూ తమ పిల్లలు కీలకమైన సబ్జెక్టులో ఫెయిల్ కావటం తెలిసి తల్లిదండ్రులు, విద్యార్థులు తీవ్ర ఆందోళన, ఆవేదన వ్యక్తం చేశారు. ఓ విద్యార్థి చేసిన ఫిర్యాదుతో పొరపాటును అధికారులు గుర్తించిన అధికారులు ఫలితాలను సరిచేసి తిరిగి ప్రకటించారు.వివరాల్లోకి వెళితే.. గత నెలలో జరిగిన జేఎన్టీయూ బీటెక్ నాలుగో ఏడాది రెండో సెమిస్టర్ పరీక్షల ఫలితాలను ఈ నెల 17న విడుదల చేశారు. ఈ ఫలితాల్లో చివరి ఏడాదిలో ఉండే క్రెడిట్ బేస్ట్ సబ్జెక్ట్ ఎన్విరాన్మెంటల్ ఇంపాక్ట్ అసెస్మెంట్ లో శ్రీదత్త, మల్లారెడ్డి, షాదన్ కాలేజీలకు చెందిన 138 మంది విద్యార్థులు ఫెయిల్ అయ్యారు. ఇంజినీరింగ్ చివరి సంవత్సరంలో ఉన్న విద్యార్థులు కీలకమైన సబ్జెక్టులో ఫెయిల్ అవ్వడం వారిని తీవ్ర మనోవేదనకు గురిచేసింది. దీనివల్ల తమ భవిష్యత్తు, ఉన్నత విద్య అవకాశాలు దెబ్బతింటాయని ఆవేదన చెందారు.శ్రీదత్త కాలేజీకి చెందిన ఒక విద్యార్థికి ఈ ఫలితాలపై అనుమానం వచ్చి జేఎన్టీయూ పరీక్షల విభాగానికి మెయిల్ చేశాడు. ఇఎం సబ్జెక్టులో ఇంతమంది ఫెయిల్ అవ్వడానికి అవకాశం లేదని, మరోసారి ఫలితాలను చెక్ చేయాలని కోరాడు.

## బిజెపి రాష్ట్ర అధ్యక్షులు రాంచందర్ రావు పాలమూరు పర్యటనలో గందరగోళం



**మహబూబ్ నగర్ జూలై 26 ( ప్రజా జ్యోతి జిల్లా ప్రతినిధి )** పాలమూరు బీజేపీ సభలో గందరగోళం నెలకొంది. బిజెపి రాష్ట్ర కోశాధికారి శాంతి కుమార్ పాలమూరు పార్లమెంటు సభ్యురాలు డీకే అరుణ వర్గీయులు ఒకరినొకరు తోసుకుంటూ వ్యతిరేక నినాదాలు చేసుకున్నారు. ఈ తతంగమంతా రాష్ట్ర బిజెపి అధ్యక్షుడు మాజీ ఎమ్మెల్సీ రాంచంద్రరావు జరగడం గమనార్హం. శనివారం బిజెపి రాష్ట్ర అధ్యక్షుడు రాంచందర్ రావు రాకా సందర్భంగా జిల్లా కేంద్రంలోని అన్నపూర్ణ గార్డెన్ లో ఏర్పాటు చేసిన కార్యకర్తల సమ్మేళనంలో వేదికపైకి నిర్వాహకులు ముఖ్య అతిథులను పిలిచే క్రమంలో బిజెపి రాష్ట్ర కోశాధికారి బండారి శాంతి కుమార్ ను వేదికపైకి రావాలని కోరారు. ఈ క్రమంలోనే ఒక్కసారిగా డికె అరుణ వర్గీయులు శాంతి కుమార్ గోబ్యాక్ అంటూ నినాదాలు చేశారు. శాంతి కుమార్ వర్గీయులు డికే అరుణకు వ్యతిరేకంగా నినాదాలు చేస్తూ అసలైన బిజెపి నాయకులం మేము అంటూ నిరసన వ్యక్తం చేశారు. ఈ తతంగం గంటకు పైగా సాగింది. పాలమూరు బిజెపిలో వర్గ పోరు రాష్ట్ర అధ్యక్షుడు రాం చందర్ రావు ముందే బయట పడింది. బిజెపి రాష్ట్ర కోశాధికారి శాంత కుమార్ కు అవమానం చోటుచేసుకుందని అయిన వర్గీయులు ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు. దీంతో ఇరు వర్గాల మధ్య తోపులాటలు చోటు చేసుకున్నాయి. పార్టీ ఎంపి డీకే అరుణ కు వ్యతిరేకంగా పని చేస్తున్నారంటు అరుణ అనుచరులు ఆరోపణలు చేశారు.రాష్ట్ర అధ్యక్షుడు రాం చందర్ రావు ఎదుట కార్యకర్తల పోటాపోటీ నినాదాలు చేసుకున్నారు. ఇరు వర్గాల కార్యకర్తలను డీకే అరుణ శాంతి కుమార్ శాంతింప చేయడంతో గొడవ సద్దుమణిగింది. స్థానిక సంస్థల ఎన్నికలకు సిద్ధం కావాలి బిజెపి రాష్ట్ర అధ్యక్షుడు రామ్ చంద్రరావు పిలుపు స్థానిక సంస్థల ఎన్నికలకు సిద్ధం కావాలని బిజెపి రాష్ట్ర అధ్యక్షుడు రామచంద్రరావు కార్యకర్తలను గుమ్మడి జిల్లా వ్యాప్తంగా అన్నిచోట్ల పార్టీ అభ్యర్థులను నిలబెట్టి గెలిపించాల్సిన బాధ్యత ఆయా జిల్లాల నాయకులపై ఉందన్నారు. బిజెపి క్రమశిక్షణ గల పార్టీ అని నాయకులు కార్యకర్తలు సమన్వయం పాటించి పార్టీని ముందుకు తీసుకెళ్లాలని కోరారు. ముఖ్యంగా కేంద్ర ప్రభుత్వ అమలు చేస్తున్న పథకాలను గ్రామస్థాయిలో చేరి ప్రజలకు లబ్ధి చేకూర్తుందో లేదో దగ్గర ఉండి చూడాలని ఆయన కోరారు. ప్రధాని నరేంద్ర మోడీ దేశానికి చేస్తున్న సేవలు బిజెపి ప్రభుత్వం అందిస్తున్న సంక్షేమ పథకాలను వివరించి ఓట్లు రాబట్టాలని రామచంద్రరావు సూచించారు, పార్టీ వ్యతిరేక కార్యక్రమాలకు పాల్పడిన వారిపై చర్యలేవి ఎంపీడీకే అరుణ గత పార్లమెంట్ ఎన్నికల సమయంలో బిజెపి పార్టీ నుండి పోటీ చేసిన తాను గెలిచానని తెలిపారు. అయితే తనకు వ్యతిరేకంగా కొంతమంది కార్యకర్తలు నాయకులు కలిసి విందులు ఇచ్చే తన ఓటమికి ప్రయత్నించారని గుర్తు చేశారు. క్రమశిక్షణ చర్యలు తీసుకోవాల్సిన పార్టీ ఇంతవరకు ఎందుకు వారిపై కనికరం చూపించారని ప్రశ్నించారు. పార్టీ వ్యతిరేక కార్యక్రమాలకు పాల్పడిన వివరాలు ఉన్న వారిపై చర్యలు తీసుకోవాలని రాష్ట్ర అధ్యక్షుడు రామచంద్రరావు ను కోరారు. ఈ కార్యక్రమంలో జిల్లా పార్టీ అధ్యక్షుడు శ్రీనివాస్ రెడ్డి, రాష్ట్ర కౌన్సిల్ సభ్యురాలు పద్మజా రెడ్డి ,పార్లమెంట్ ఇంచార్జ్ పవన్ కుమార్ రెడ్డి ,నాగురావ్ నామాజీ, వీరబ్రహ్మచారి,తదితరులు పాల్గొన్నారు.